www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
# అస్త్రం
తెలుగు దినపత్రిక
ఆదివారం 10
ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## మధ్యతరగతికి ౦౦౦శాపంగా మారిన ఏఐ

ఏఐ వల్ల లాభాలు ఎన్నో కానీ ఉద్యోగాలకు మాత్రం ఏఐ ఎసరు పెడుతున్న సం గతి తెలిసిందే. ప్రపం చవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలలో ఇప్పటికే భారీగా ఉద్యోగాలు కోతకు గురయ్యాయి.టీసీఎస్, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ ఇలా పేరు మోసిన కంపెనీల్లో ఇటీవల భారీగా లే ఆఫ్స్ జరిగాయి. కొన్ని కంపెనీలలో ఒకేసారి 12వేల నుండి 15వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇక ఏఐతో మరింత ప్రమాదం పొంచి ఉందని గూగుల్ మాజీ ఉద్యోగి మో గౌదత్ వెల్లడించారు. ఓ పాడ్ కాస్ట్ లో ఆయన మాట్లా డుతూ... 2027 వరకు పరిస్థితులు చాలా మారిపోతాయన్నారు. ఏఐ గణనీయమైన మార్పులు తీసుకువస్తుందని చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతి పతనానికి ఏఐ దారి తీస్తుందని నమ్ముతున్నా అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టాప్ 1శాతంలో లేకపోతే మీరు రైతు అవుతారు, మధ్యతరగతి అనేదే ఉండదు అని చెప్పారు. 2027 నాటికి ఉన్నత విద్యావంతులైన వ్యక్తులు కూడా నిరుద్యోగులుగా మారవచ్చుని, దీనివల్ల ప్రస్తుత మధ్యతరగతిపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. 2027 నాటికి ప్రస్తుతం 350 మందితో పనిచేసే స్టార్టప్ కంపెనీలు కేవలం ముగ్గురితో పనిచేస్తాయని చెప్పారు. గతంలో పారిశ్రామికీకరణ కారణంగా మాన్యువల్ స్థానంలో యంత్రాలు వచ్చాయని, ఇప్పుడు విద్యావంతులైన ఉద్యోగుల స్థానంలో ఏఐ ఆటోమేషన్ వస్తుందన్నారు.



## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

దిల్లీ

ప్రధాని అధికారిక నివాసంలో రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు ప్రధాని మోదీకి శనివారం రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. "సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సంస్కృతా న్ని ప్రాచుర్యంలోకి తేవడానికి తమ ప్రభుత్వం గత దశాబ్దంలో ఎన్నో ప్రయత్నాలు చేసిందని శని వారం ప్రధాని మోదీ ప్రపంచ సంస్కృత దినోత్స వం సందర్భంగా అన్నారు. "ప్రతి రంగంలోనూ సంస్కృత భాష ప్రతిబింబిస్తోంది. దీని ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ -



## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

- మరోసారి రాహుల్‌ను కోరిన ఈసీ
- "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి.

3

# ఐకానిక్ అద్భుతం



- గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే ఎత్తయిన టవర్ నిర్మాణం
- ఓఆర్ఆర్‌పై 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్'
- బహుళ ప్రయోజనకారిగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు
- ఆధునిక ఆర్థిక కేంద్రంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి ప్రణాళికలు
- 2 నెలల్లో టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీని ప్రపంచస్థాయి ఆధునిక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నగరంలో మరో ఆర్థిక చక్రాన్ని సృష్టించేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనుంది. ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా నగరానికి 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' పేరిట ముఖద్వారం నిర్మించనుంది. తొలిదశలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ (గాంధీ సరోవర్) వరకు 9 కి.మీ. మేర అభివృద్ధి చేయనుంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు - మిగతా2లో



## క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు

- కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది
- ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తా
- ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుంది
- అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారు
- "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

2లో



## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

- బాధితురాలి తల్లిపైనా పోలీసు బలప్రయోగం
- ర్యాలీలను అడ్డుకునేందుకు కోల్‌కతాలో భారీ ఏర్పాట్లు
- సెక్రటేరియట్ వైపు వెళ్లకుండా ఆందోళనకారుల అడ్డగింత

## కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు



- విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?
- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు.?
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2లో

## హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు

- ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం
- ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదు
- రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారు
- ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2లో






## ముక్కలుగా నరికి.. 10 చోట్ల పడేశారు!

- కర్నాటకలో మహిళ దారుణ హత్య
- పచ్చబొట్టు ఆధారంగా మృతురాలి గుర్తింపు
- హంతకుడి కోసం పోలీసుల గాలింపు

3

# కోటి ఎకరాల్లో సాగు

- రాష్ట్రంలో 25% లోటు వర్షపాతం ఉన్నా 1.02 కోట్ల ఎకరాల్లో పంటలు
- ఈ సీజన్‌లో సాగు లక్ష్యాన్ని 1.32 కోట్ల ఎకరాలుగా అంచనా వేసిన వ్యవసాయ శాఖ
- అందుకు అనుగుణంగానే వివిధ పంటలను సాగు చేస్తున్న రైతాంగం
- ఇప్పటికే 45 లక్షల ఎకరాల్లో పత్తి, సుమారు 32 లక్షల ఎకరాల్లో వరి సాగు
- సుమారు 14 లక్షల ఎకరాల్లో సాగవుతున్న మొక్కజొన్న, కంది, సోయాబీన్
- నెలాఖరుకు మరో 30 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేసే అవకాశం



హైదరాబాద్

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఈ సీజన్‌లో కోటి ఎకరాలకుపైగా వివిధ పంటలు సాగవుతున్నాయి. మున్ముందు వరుణుడు కరుణిస్తాడన్న నమ్మకంతో వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగానే రైతాంగం వివిధ పంటలను సాగు చేస్తోంది. వానాకాలం సీజన్‌లో నీరు తక్కువ అవసరమైన పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, కంది పంటలను ఇప్పటికే భారీగా సాగు చేసిన రైతులు.. వరిని ఆచితూచి సాగు చేస్తున్నారు. - మిగతా3లో

# ఆశాజ్యోతి ఆశ్రమంలో రాఖీలు కట్టిన ఆంక్షారెడ్డి





రక్షా బంధన్ పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపాలిటీలోనీ ఆశాజ్యోతి ఆశ్రమంలో రాఖీ వేడుకల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి పాల్గొన్నారు పిల్లలకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్. ఆశాజ్యోతి ఆశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు వారితో యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డీ. అజ్గర్.సురేష్.ముఖ్తర్.తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పందా)లో చేరికలు

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.**

**సామాన్యుడి అస్త్రం, ఆగస్టు 9 :-** సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం, మటన్ లంక గ్రామాల నుండి ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాపంథా పార్టీ మారిన పరిస్థితికి అనుగుణంగా తన పంథాను మార్చుకొని భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా గుర్తించి, వర్గ పోరాటాలను ఉధృతం చేస్తున్న క్రమంలో దేశంలోనే అనేకమంది విప్లవకారులు తమ వైపు ఆలోచిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఊకె బాబు, కుంజా కృష్ణ చేరికలు మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు కొనియాడారు. వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపందా ఎంచుకున్న మార్గం సరైందని భవిష్యత్తులో ఈ పార్టీలో చేరడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తున్న వారున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేస్తూ, విప్లవ కారులపై తప్పుడు కేసులు పెట్టి జైలులకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇందిరా గాంధీ లాంటి వారు ఎమర్జెన్సీని పెట్టి విప్లవకారులను అణిచివేయడానికి పగటి కలలు కనీ విఫలమయ్యారని, బిజెపి ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని భవిష్యత్తులో ఎదుర్కొంటుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజా పందా) నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, ఈసం చంద్రయ్య, బోర్ర



వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్,ఊకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ ,అరెం రమేష్, మోకాళ్ళ పోతయ్య ,ఊకె వెంకన్న, ఈ సం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-సామాన్యుడి అస్త్రం ఆగస్టు 09 తలకొండపల్లి మండల ప్రతినిధి** తలకొండపల్లి మండల యూత్ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ ఆద్వర్యంలో 65 వ యూత్ కాంగ్రెస్ వేడుకల్లో భాగంగా జండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాటి నుండి నేటి వరకు దేశ ప్రజల సౌభాగ్యం సంక్షేమం యూత్ కాంగ్రెస్ పర్యవేక్షణ చేయడంలో ముందంజలో ఉంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ పాత్ర చాలా ఉంటుందని యువకులు అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అజీమ్, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ డిగ్రీ కృష్ణ ,తలకొండపల్లి గ్రామ అధ్యక్షులు పేరుమాండ్ల రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్ ,తాలూకా అసెంబ్లీ జర్నల్ సెక్రెటరీ నరేష్ ముదిరాజ్, శ్రీశైలం ఎన్ఎస్ఐయు మాజీ మండల అధ్యక్షుడు రమేష్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు



రాజేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు, సీనియర్ నాయకులు మైసయ్య, డేవిడ్, రేన్ రెడ్డి తదితరులు పాల్గొని బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది.

# అంగరంగ వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలంలో ఇందుకూరుపేట గ్రామంలో స్త్రీ శక్తి భవన ప్రాంగణంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రపంచంలోనే గిరిజనులకు అత్యంత కీలకమైన రోజు ఏదైనా ఉందంటే అది ఆగస్టు 09 ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి 1994 వ సంవత్సరంలో మన గిరిజనులను గుర్తించి మనకంటూ ఒక గుర్తింపు రావటానికి ఎంతో మంది పోరాటయోధుల కష్టం వల్ల మనకు ఈ గుర్తింపు వచ్చిందని ఆదివాసీ గిరిజన ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందుగా ఆదివాసీ పోరాటయోధుల చిత్ర పటాలకి పువ్వుల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తరువాత సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర,తుర్రం లక్ష్మణ్ దొర చేతుల మీదుగా ఆదివాసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీలందరూ కలసి ఇందుకూరు పేట గ్రామం నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ పెద్ద భీం పల్లి 2 పెనికిల పాడు గ్రామం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అక్కడ మానహారంగా నిలబడి నినాదాలు ఇవ్వడం జరిగింది. అక్కడనుండి మళ్లీ బైక్ ర్యాలీగా ఇందుకూరుపేట దుర్గమ్మ తల్లి గుడి మెయిన్ సెంటర్ వరకు చేరుకొని ఆదివాసి భవనం స్థలం నుండి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో సంస్థలపై నినాదాలు ఇవ్వడం జరిగింది.అక్కడనుండి ర్యాలీగా స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల సభా స్థలానికి సభ అధ్యక్షులు కుంజం శ్రీనువాసు దొర అధ్యక్షతన మొదలైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవీపట్నం మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ కె.సత్యనారాయణ,ఎంపీడీవో



సాల్మన్ రాజు ఎంఈఓ కె .త్రిమూర్తులు ఎంపీడీవో కార్యాలయం ఏవో వెంకటేశ్వర్లు, అతిథులు సర్పంచ్ కారం కృష్ణ బాబు దొర, తుర్రం లక్ష్మణ్ దొర, చిచ్చడి శేషారావు,మడకం కన్నం రాజు, తుర్రం రామకృష్ణ దొర, సోదే నాగేశ్వరరావు, కారం పోచమ్మ ,కందికొండ గౌరీశ్వరి కురసం వెంకన్న దొర, మడకం బంగారు బాబు దొర,దూడ దైవబిక్షం, మడకం రామకృష్ణ దొర,కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు,పెసా ఉపాధ్యక్షులు జీడి రామారావు మొదలైన వ్యక్తులు సభకు హాజరయ్యారు. ఆదివాసి ప్రజలకు ఉన్నటువంటి ఆదివాసి సంస్కృతి ,సాంప్రదాయాలు హక్కులు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 19షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని, ఆదివాసీ స్వయం పాలన రాష్ట్రం ప్రకటించాలి. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలని కారం తమ్మన్న దొర పేరుతో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని



,షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు హామీ అమలు చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేశారు.గ్రామాల నుండి వచ్చిన గ్రామ పెద్దలకు శాలువలుతో ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది. అనంతరం దేవీపట్నం మండల జిస్ట్రేట్, తహసిల్దార్ కె. సత్యనారాయణ కి సమస్యలతో కూడిన పత్రాలు అందజేశామని ఆదివాసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరగంటి వీరభద్ర రెడ్డి, కెచ్చల అబ్బాయి రెడ్డి,మడి మురళి, తర్రం ధర్మరాజు, తాతీ రాజేష్, నేసిక రమేష్, చవలం విద్యాసాగర్,తెల్లం సింగరాజు దొర, కొమరం సూర్య చంద్రం దొర,కొమరం సూరిబాబు దొర, కుంజం పండు దొర,కుండ్ల సాయిరాం రెడ్డి,నడిపూడి భాను శంకర్ రెడ్డి,పెసా ఉపాధ్యక్షులు కుండ్ల సురేష్ రెడ్డి, సోదే వెంకన్న దొర మాజీ సర్పంచ్, పచ్చుకూరి అర్జునుడు, పొడియం సురేష్ దొర, దూసరి కనకదుర్గ మొదలైన వారు పాల్గొన్నారు

## 16 లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత



**మణుగూరు, ఆగస్టు 09 సామాన్యుడి అస్త్రం:** ఈరోజు ఉదయం పక్కా సమాచారం మేరకు మణుగూరు ఎస్ఐ రంజిత్ తన సిబ్బందితో పాటు తోగూడెం గ్రామం సమ్మక్క సారక్క గుడి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఉదయం సుమారు 9:45 గంటల ప్రాంతంలో అశ్వాపురం వైపు నుండి మణుగూరు వైపునకు ఒక ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా ఆటోని ఆపి తనిఖీ చేయగా అట్టి ఆటోలో 32 కేజీల గంజాయి దొరికినది. ఇద్దరు వ్యక్తులు అట్టి గంజాయిని ఒరిస్సా నుండి కొనుగోలు చేసి ఆ గంజాయిని వరంగల్ తరలిస్తున్నారని విచారణలో తేలింది. ఇద్దరు ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇద్దరు ముద్దాయిల వివరాలు 1. తోడం శ్రీను తండ్రి సీతారామయ్య వయసు 34 సంవత్సరాలు ఎస్టి కోయ కూలీ గ్రామం కుసున్నపల్లి పెద్దపాక మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా. 2. బానోత్ కుమార్ తండ్రి సోమ్లా వయసు 32 వృత్తి వ్యవసాయం గ్రామం బోడ గుట్ట తండా మహబూబాబాద్.

## మండలంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





**సామాన్యుడి అస్త్రం, ఆగస్టు 9 :-** గుండాల మండల కేంద్రంలో రక్షా బంధం అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరుపుకున్నారు, ప్రతి సంవత్సరం లాగ కాకుండా ఈ సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజును అన్న చెల్లెలు, అక్క తమ్ములు, బంధు మిత్రులు, అక్క చెల్లెలు,రాఖీలు కట్టి, మిఠాయి లు తినిపిచ్చి తన అన్న తమ్ముళ్లకు నోరు తీపి చేస్తారు, అనంతరం ఉన్నతలో తమ తమ అక్క చెల్లెలకు ఉన్నంతలో బహుమతి, అందిస్తారు, ఈ యొక్క రాఖీ పండుగను కుల మాత, బేధం, లేకుంట్ట, సామరస్యంతో అక్క చెల్లి, అన్న తమ్ముడు, వారి అనుబంధానికి ప్రతీకగా ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ రక్షాబంధం. ‘రక్షా’ అంటే రక్షణ, ‘బంధం’ అంటే ముడి వేయడం. రక్షతో కూడిన బంధనంతో తన అన్న తమ్ముడు,కలకాలం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అక్క చెల్లెలు కోరుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు,


## సీఎం సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...

**షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల మిలాఖాత్**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పట్టణ కాంగ్రెస్ సీనియర్ మరియు ముఖ్య నాయకులు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలుసుకొని హృదయ పూర్వక హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అగ్గనూరు బసవేశ్వర్ అప్ప, ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్, మైనార్టీ నాయకులు ఇబ్రహీం, సీనియర్ నాయకులు బెంజి సురేందర్ రెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్, శ్రీనివాస్ రెడ్డి, మధులపూర్ శ్రీనివాస్, కొప్పునూరి ప్రవీణ్, జయప్రకాష్ నారాయణ, గోదా మాధవులు, రాజమోని జగదీశ్వర్ ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, చించోడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్ట్ బూర్గుల రమేష్ ఇంట్లో రాఖీ పండుగ సందడి..





**అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ..**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్.** ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో జర్నలిస్ట్ రమేష్ ఇంట్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కలిమి మనకు కరువైనా కాలమెంత ఎదురైన ఈ బంధం విడిపోదన్న ఎన్నెన్ని యుగాలైన ఆపదలో ఆనందంలో నీ నీడగ ఉంటానన్న భరోసా అక్కలకు ఓ తమ్ముడిగా అండగా ఉంటానని జర్నలిస్ట్ రమేష్ ఇంట రాఖీ పండుగ సందడి మొదలైంది. అక్కలు జ్వలిత, చైత్రలు రాఖీ కడుతున్న దృశ్యాలు.. చిత్రంలో తమ్ముడు చైత్రన్ తేజ్ రమేష్ దంపతులు కూతుళ్ళ ఉన్నారు.. అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది. నేడు (శనివారం) రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కష్ట సుఖాల్లో కంటికిరెప్పలా కలిసిమెలిసి ఉంటున్న తోబుట్టువులందరికీ శుభాకాంక్షలు...రక్షా బంధన్' తోబుట్టువులకు పవిత్రమైన పండుగ. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తు. 'రాఖీ' పండుగ శ్రావణ మాసంలో జరుపుకుంటారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ అని అర్థం. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు..

# అనురాగాల వేదికపై... ఆడపడుచుల వేడుక..

**మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన మహోత్సవం..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రాఖీ కట్టిన మహిళలు**

**ఇతర నేతలు, జర్నలిస్టులకు సైతం రక్షాబంధనం..**

**ఆడపడుచులకు సోదరుడిగా ఉంటా: ఎమ్మెల్యే**

**సోదర బంధం మతాలకు అతీతం: కేపి**

**ఆనందోత్సాహాల మధ్య రక్షాబంధనం**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నిరంతరం నాయకులతో సందడిగా కనిపించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వేదిక ఆడపడుచుల రక్షాబంధన మహోత్సవానికి వేదికగా మారింది.. మహిళా నాయకులు, వివిధ సంఘాల నారీమణులు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీతోపాటు అక్కడ ఉన్న ఇతర నాయకులకు కూడా రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటారు. దీనితో కార్యాలయం ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించింది.

**మహిళలకు రక్షగా ఉంటా: ఎమ్మెల్యే**

నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఒక అన్నగా, తమ్ముడిగా నిరంతరం రక్షగా ఉంటానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అనసూయ, నాగమణి, పిట్ట రజిత తదితర మహిళలు ఎమ్మెల్యే శంకర్ తోపాటు ఇతరులకు అందరికీ రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మహిళా శక్తితోనే నియోజకవర్గమైన, రాష్ట్రమైన, దేశమైన ప్రగతి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా మారి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు పెట్టడమే కాకుండా ప్రభుత్వ పథకాలు అన్నిటికీ మహిళల పేరు పెట్టడం గమనార్హం అన్నారు. ప్రస్తుతం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఉపాధి రంగంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిని ప్రతి సోదరి ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ మహిళల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

**మతాలకు అతీతం: కేపీ**

రక్షాబంధనం మతాలకు అతీతమైనదని జర్నలిస్ట్ కేపీ అన్నారు. మహిళల రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని రాఖీ కట్టించుకున్న ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలు ఏవైనా సోదర బంధం ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల బంధాన్ని నిరంతరం పటిష్టంగా ఉంచే ఉద్దేశంతోనే ఇలాంటి



పండుగలు పెద్దలు తీసుకువచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుగా మహిళల సమస్యలపై అక్షర పోరాటం చేసి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..పాల్గొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, చౌదరిగూడ రాజు, మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్, మార్గం రాజేష్, మన పార్టీ ప్రదీప్ కుమార్ తదితరులకు రాఖీలు కట్టారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటులో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి






**... విగ్రహాల ఏర్పాటు కు ఏసీపీ అనుమతి తప్పని సరి**

**.... పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన సమయంలో మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వినాయక చవితి తీసుకోవాల్సిన జాగ్రత్తలు , నేరాల మీద వాటి నియంత్రణ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విగ్రహాలను, వివాదాస్పద ప్రదేశాలలో ప్రజలు తిరిగే రోడ్ల పైన గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ ఎటువంటి అడ్డంకులు కలిగించరాదన్నారు.పశువులను గణేష్ మండపముల దగ్గరికి రానివ్వకూడదని, వీధి కుక్కలు వగైరా మండపంలోని దీపాలను కిందపడవేయ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాలను పార్కింగ్ కొరకు తగినంత దూరంలో నిర్దేశించిన ప్రదేశంలోనే ఉంచవలెనని, మండపాల వద్ద వాలంటీర్లకు తప్పనిసరిగా ఫోటో ఐడి కార్డు ఉండే విధంగా చూడాల న్నారు. మండపాల వద్ద టపాకాయలను, ఇతర మందు గుండు సామాగ్రిని ఉంచరాదని, సీ.సీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచవలెనన్నా రు. స్థానిక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఏ.సి.పి) అనుమతి లేనిదే మండపాల వద్ద లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని, విద్యుత్ కనెక్షన్ ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించి కరెంట్ కనెక్షన్ తీసుకొనవలెనన్నారు. లౌడ్ స్పీకర్ల ను విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ/ ప్రైవేటు కార్యాలయాలకు, ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. సున్నితమైన సమస్యాత్మకమైన, అత్యంత సమస్యత్మకమైన ప్రాంతాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయవలెనన్నారు. అనుమానాస్పద వ్యక్తుల పైన గట్టి నిఘ ఉంచవలెనని, వర్షాకాలం కావున పోలీస్ సిబ్బంది అందరూ రెయిన్ కోట్ దగ్గర ఉంచుకోవాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు ఉపయోగించకుండా చూడాలని,మండపాల వద్ద బాణసంచా పేల్చకుండా చూసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి.బస్వరెడ్డి, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, ఏ.సీ.పీలు., రాజా వెంకట్ రెడ్డి, పి.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ ఎస్.సతీష్ కుమార్,సీ.ఐలు, ఎస్సైలు, ఐ.టి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టిన తలకొండపల్లి మాజీ ఎంపీపీ

:లక్ష్మీదేవి రఘురాములు





**-సామాన్యుడి అస్త్రం ఆగస్ట్ 09 తలకొండపల్లి మండల ప్రతినిధి** సోదర సోదరీమణుల అచంచలమైన ప్రేమ మరియు పరస్పర ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సందర్భంగా మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రాఘురాములు తన సోదరులు జంగయ్య,కృష్ణయ్య కి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అక్కా-తమ్ముడు, అన్నా-చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ వేడుక..అని తలకొండపల్లి మండల సోదర సోదరీ మణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## అశ్వారావుపేట మండలం బండారు గూడెం విలేజ్ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.




**సామాన్యుడి అస్త్రం అశ్వారావుపేట:** ప్రాంతంలోని ఆదివాసి గ్రామాల్లో ఈ రోజు ఆదివాసి దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో యువకులు యువతులు పాల్గొని, తమ సాంప్రదాయ నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు. అలానే పెద్దలు ఆదివాసీ నాయకులు బైట ధర్మారావు బైట గోపాల్ రావు కుర్సం రాజులు నారం నాగేశ్వరరావు పెనుబల్లి రవి బైట ఆదిలక్ష్మి ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు ప్రభుత్వ ప్రతినిధులు, సామాజిక సేవకులు హాజరై ఆదివాసి సంస్కృతి, హక్కుల పరిరక్షణపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి కళలు, హస్తకళా ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. పిల్లలకు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.

## బంగారు కుటుంబాన్ని గుర్తించడంలో నిర్లక్ష్యమా..? వైఫల్యమా?




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక:**డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్) ప్రకాశం జిల్లా, బేస్తవారిపేట మండలం జగ్గంబొట్ల కిష్టాపురం గ్రామంలో ఆ చిన్నారుల పేరు చెబితే చాలు ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టక మానరు. మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో తల్లితండ్రులను కోల్పోయిన చిన్నారులను చూసి అయ్యో పాపం అని ఎవరైనా జాలి పడవలసిందే. గ్రామానికి చెందిన, ఆరవీటి భావన, యశ్వంత్, కీర్తన తల్లితండ్రులను కోల్పోయి అనాథలుగా మారారు. గ్రామస్తుల సహాయ సహకారాలతో ప్రస్తుతం జీవనం సాగిస్తున్న వారి జీవనం కష్టాల మయంగా మారింది. వచ్చిన రేషన్ బియ్యంతో కడుపు నింపుకుంటూ చదువుకుంటూ తమ జీవితాన్ని నిర్మించుకుంటున్నారు. కొద్ది రోజులు గా కుటుంబం గడవడమే కష్టంగా ఉండడంతో భావన కూలి పనులకు వెళుతూ తమ్ముడు యశ్వంత్ చెల్లి కీర్తనలను పాఠశాలకు పంపేది.తర్వాత దాతలు వారి కష్టాన్ని చూసి చలించి పోయారు వారికి ఒక చిన్న ఇంటిని ఉండేందుకు నిర్మించి ఇచ్చారు. ముగ్గురు ప్రస్తుతం నల్లకాలువ ప్రభుత్వ పాఠశాలలో భావన, యశ్వంత్ 8వ తరగతి చదువుతుండగా కీర్తన ప్రస్తుతం 7వ తరగతి చదువుతుంది. గతంలో దాతలు ఇచ్చిన విరాళాలతో వారి జీవనం ముందుకు సాగుతుంది. కానీ వారి జీవన విధానానికి సరిపడ మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చిన్నారితో పాటు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి వారికి సహాయాన్ని అందించేందుకు 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బంగారు కుటుంబం పేరుతో పేద కుటుంబాలను గుర్తించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు సిద్ధమైంది. కానీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో సరైన లబ్ధిదారులను గుర్తించటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తల్లితండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# గాత్రమే గంధర్వమై.. గానమే ఆనందమై..

**కళా సరస్వతి ముంగిట గీత మాలికలు..**

**మురిపించి, మైమరిపించిన జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు..**

**శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**ఆద్యంతం ఆహ్లాదం పంచిన గాయనీ గాయకులు..**

**"ప్రికాస ఆడిటోరియం"లో అతిథుల అభినందనల వెల్లువ..**

**రాజధాని వేదికగా సంగీత విభావరి**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** గానం.. హృదయ ధ్యానంలా పని చేస్తుంది.. మధుర భావాలను మదిలో నింపుతుంది.. అందమైన జ్ఞాపకాలతో ఆడిస్తుంది.. ముచ్చటైన గీతాలతో మురిపిస్తుంది.. చల్లని వెన్నెలలో జోల పాట పాడుతుంది.. భక్తి పారవశ్యంతో పెను నిద్దుర వదిలిస్తుంది.. పాటకు ఉన్న ప్రత్యేకత ఇది.. మనసులో ఉన్న ఏ భావాన్ని అయినా అద్భుతంగా రాసిన కవులు మనకు ఉన్నారు.. వాటిని అత్యద్భుతంగా స్వరకల్పన చేసిన సంగీత సామ్రాట్ లు ఉన్నారు.. అత్యంత మధురంగా వాటిని ఆలపించి హృదయాన్ని దోచిన గాయకులు ఉన్నారు.. ఈ కళాకారుల సమిష్టి కృషిగా పురుడుపోసుకున్న సినీ పాట నేటికీ ప్రతి హృదయానికి బాటగా.. బాసటగా నిలుస్తుంది.. అలాంటి పాటలను వర్తమాన గాయకులు తమ గాత్రం ద్వారా మరోసారి పాడి శ్రోతలను మైమరిపించారు.. ఈ పాట విని మైమరిచిన శ్రోతలు అభినందన వర్షం కురిపించారు. హైదరాబాదులోని కూకట్ పల్లిలో గల "ప్రికాస ఆడిటోరియం" ఇందుకు వేదికగా మారింది. వర్తమాన కళాకారులను ప్రోత్సహించే హైదరాబాద్, విజయవాడలకు చెందిన శ్రీ సరస్వతి కళాపీఠం ఈ గానామృతాన్ని అందించింది. కార్యక్రమం వివరాల్లోకి వెళితే..

**పాటల పల్లకిలో..**

అలనాటి మధురమైన ఆణిముత్యము లాంటి పాటలతో వేదిక మురిసింది.. వర్ధమాన గాయకుల గాన ప్రతిభతో వెన్నెల జల్లు కురిసింది. మది ఊయల లూగి.. అన్న పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గాన గంధర్వుడు, ఘంటసాల మానస పుత్రుడుగా పేరుపొందిన జి. బాలకామేశ్వరరావు (జూనియర్ ఘంటసాల) పాడిన పాటలు ఎంతగానో అలరించాయి. సాక్షాత్తు ఘంటసాల వెంకటేశ్వరరావు వేదికనెక్కి పాడుతున్నట్లుగా అనిపించింది. అదేవిధంగా షాద్ నగర్ జర్నలిస్ట్, కళాకారుడు కెపి అనేక పాటలను పాడి అలరించారు. విశిష్ట అతిథులుగా జ్యోతిష్య విదుషీమణి ప్రసన్న, మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్, విజయవాడ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ, సినీ నటుడు టార్జాన్ లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళా పీఠం వ్యవస్థాపకులు రోజా వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈల కోకిలగా మన్ననలు అందుకున్న రోజా మధిర, సుస్వర గాన సరస్వతి కొమ్మినేని రత్న కుమారి, మరో గాన సరస్వతి సినీ కథానాయకుడు నటభూషణ శోభన్ బాబు కోడలు రమణిహరి నిర్వహకులుగా వ్యవహరించారు.

**పల్లవించవా నా గొంతులో..**

పల్లవించవా నా గొంతులో.. పల్లవి కావా నా పాటలో.. అంటూ ఆనాటి మధుర గాయకులను తలుచుకుంటూ నేటి వర్ధమాన గాయకులు తమ పాటలతో పరవశాన్ని కలిగించారు. విన్నవారికి మరపురాని అనుభూతులను మిగిల్చారు. సంగీత విభాగాన్ని అద్భుతంగా నిర్వహించిన సుదర్శన్ ఆధ్వర్యంలో జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు, రోజా, రమణి, రత్న కుమారి జర్నలిస్ట్ కేపీలతో పాటు ప్రణయ్, సబిత, చిరంజీవి, రామకృష్ణ చారి, రిటైర్డ్ ఎస్ఐ లాలయ్య, భీం, తదితరులు తమ గానామృతాన్ని పంచిపెట్టారు. చక్కని భావాలతో, అర్థవంతమైన అర్థాలతో, చైతన్య పరిచే సందేశాలతో, హృదయాన్ని మీటే ప్రేమ భావంతో, చక్కిలిగింతలు పెట్టే సరసాలతో ..సరదాలతో సాగిన పాటలు తేనెల తేటలుగా అందరికీ రుచులు పంచాయి. అలనాటి పాటల ప్రాధాన్యతను మరోసారి పెంచాయి. ఈ సందర్భంగా కళాపీఠం నిర్వాహకులు గాయకులను, అతిథులను ఘనంగా సత్కరించారు. పంచామృతం లాంటి పాటలను అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. బాలకామేశ్వరరావు పాడిన ప్రతి పాట చప్పట్లు కేరింతలు కొట్టించింది.

**సాధన తోనే చక్కని పాట..**

కొమ్మినేని భావనారాయణ, విజయవాడ సీనియర్ అడ్వకేట్ సాధన ద్వారానే చక్కని పాటలు ఆవిష్కరిస్తాయని సీనియర్ అడ్వకేట్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ ద్వారా ఇప్పటికీ చాలామంది పాత పాటలను వీక్షిస్తూ మధురానందాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అలనాటి పాటలను పాడి అలరించాలంటే కఠినమైన సాధన ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. తన శ్రీమతి రత్నకుమారి కూడా అద్భుతమైన పాటలను పాడే దిశగా నిరంతర సాధనతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

**పాటకు ప్రాణం పోయాలి..బాల కామేశ్వరరావు, జూనియర్ ఘంటసాల**

అలనాటి గాయకులు ఎన్నో మధురమైన పాటలను అద్భుతమైన రీతిలో పాడి అలరించారని, అలాంటి పాటలను చక్కగా పాడగలగాలంటే సాధన అవసరమని జూనియర్ ఘంటసాల బాల కామేశ్వరరావు అన్నారు. మంచి పాటలు ఎన్నో మన తెలుగు భాషలో ఉన్నాయని, వాటికి చెడ్డపేరు తేకుండా చూడాలని సూచించారు. వర్ధమాన గాయకులు ముందు ఆ పాటల మీద మక్కువ పెంచుకొని ఆసక్తిని ఏర్పరచుకోవాలన్నారు. పాటను ఇష్టంగా పాడినప్పుడే అది ఎదుటివారిని అలరిస్తుందని పేర్కొన్నారు. సంగీతం నేర్చుకోవడం ద్వారా పాటను తప్పులు లేకుండా పాడగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.

**ఎంతోమందికి అవకాశం రోజా వేణుగోపాల్**

సరస్వతి కళా పీఠాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది వర్ధమాన గాయకులకు తాము అవకాశం కల్పించగలిగామని రోజా వేణుగోపాల్ దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పాడే అవకాశం కల్పించి మధురమైన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లడం, గాయకులను కూడా భవిష్యత్తు వైపు నడిపించడం తమకు ఎంతగానో సంతృప్తినిస్తుందని అన్నారు. తమ వద్ద పాటలు పాడిన ఎంతోమంది ప్రొఫెషనల్ సింగర్లుగా మారారని తెలిపారు. ప్రతి ఒక్కరిలోని ప్రతిభను వెలికి తీసి మధురమైన గీతాల ద్వారా వారికి గుర్తింపు తేవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాలకామేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తులు ఈ కార్యక్రమానికి రావడం తమకు ఎంతో సంతోషం ఇచ్చిందని అన్నారు.

**ఆనాటి ఆణిముత్యాలను మరవద్దు మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి**

ఆనాడు సినీ పరిశ్రమలో ఎందరో మేధావులు కలమ్మ తల్లి ముద్దుబిడ్డలుగా ఎన్నో సంగీత సాహిత్య మధుర గొంతుకలను అద్భుతాలుగా ఆవిష్కరించారని అలాంటి ఆణిముత్యాలను వర్ధమాన గాయని గాయకులు ఎప్పటికీ మరువకూడదని వాటిని ప్రేక్షకులకు నిరంతరం అందిస్తూ ఉండాలని మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి విజయలక్ష్మి సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విజయలక్ష్మి మాట్లాడుతూ.. శ్రీ కళాసరస్వతి పీఠం ద్వారా నూతన గాయనీ గాయకులకు అవకాశాలు కల్పిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినసొంపుగా గీతాలను అందిస్తున్నందుకు సంస్థ నిర్వాహకురాలు మధిర రోజా తదితరులను అభినందించారు.

**మరపురాని జ్ఞాపకం జర్నలిస్ట్ కేపీ**

తెలుగు పాటకు ప్రాణం పోసి, పాత పాటల సొగసులను నేటి తరాలకు పరిచయం చేసే ఒక చక్కని కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా 11 పాటలు పాడే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఇంకా పెరగాలని ఆయన ఆకాంక్షించారు. వర్ధమాన గాయకులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న సరస్వతి కళా పీఠం నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

# నాకు నువ్వు రక్షా . . .నీకు నేను రక్షా . . . మనమిద్దరం ఈ దేశానికి రక్షా





**. . . అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్:** రాఖి పండగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖి వేడుకల్లో బిజెపి మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విదంగా కేవలం మన భారత దేశంలో సోదరాభావానికి ప్రతీకగా దేశం అంతట రాఖి పండుగ జరుపుకోవడం మన సోదర భావానికి నిదర్శనమన్నారు. ఇది అనాది కాలంగా వస్తుందని భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర సంస్కృతి, సాంప్రదాయలు కలిగి ఉందని భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖి అని ఈ రాఖి అనేది అన్న -చెల్లికి, అక్క - తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే పిల్లలో సోదరాభావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి సాంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి ప్రవళిక, మమతా, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి,వరలక్ష్మి న్యాలం రాజు, నాగోల్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక దళిత ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ను జనసేన ఎమ్మెల్యే విమర్శించడం సబబు కాదు.

**మీ ఉడత ఊపులకు మా వైసిపి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఏమి భయపడే ప్రసక్తే లేదు.**




**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దళిత నేత పలివెల సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మీరు చేస్తున్నటువంటి వికృత పాలన అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్నటువంటి విధానాలను మా పార్టీ తరఫున మా నాయకులందరు ప్రజల తరుపున ఖండిస్తాం ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపనతో ముందుకు సాగుతున్న విధానాన్ని తీరుని ఎండగట్టడం, మీ చేత పనిచేయడం మా బాధ్యతని అన్నారు. సాధారణ స్థాయి నుంచి శాసనమండలి స్థాయి వరకు ఎదిగినటువంటి క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మీద కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు కించ పరుస్తూ అవహేళనగా మాట్లాడటం సబబు కాదని భారతరాజ్యంగ చట్టం ప్రకారం ప్రశ్నించేహక్కు ఉందన్నారు. శాసన సభ్యులు గిడ్డు సత్యనారాయణ కవింపు చర్యలు, బెదిరింపులకు ఇజ్రాయిల్ బెదిరిపోయేవారు కాదని ఉప్పెనల ముందుకు సాగుతూ ప్రజల కోసం పోరాడుతూనే ఉంటారన్నారు. అభివృద్ధిలో వైసీపీతో పోటీ పడాలంటే మీ నాయకుడైన డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ కూటమిలో భాగస్వామ్యంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ కి రావలసిన నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో నిలిపితే మేము కూడా సంతోషిస్తామని హితవు పలికారు. ఈ సమావేశంలో వైసీపీ దళిత నేత కొనాల చంద్రబోస్ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు..

**వేములపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు**

**తనిఖీల్లో నంబర్స్ లేని రికార్డ్స్ లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**రూరల్ సీఐ పి దొరరాజు**



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట నియోజకవర్గం. ప్రశాంతంగా ఉన్న ఆవాస ప్రాంతాల్లో కొంత మంది వ్యక్తులు చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై వెంటనే కఠిన చర్యలు తప్పవని మండపేట రూరల్ సీఐ దొర రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ అనగా ఒక గ్రామం మొత్తాన్ని నలుమూలల నుండి చుట్టుముట్టి ప్రతి ఇంటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. రూరల్ ఎస్సై, వి. కిషోర్, అంగర ఎస్సై జి.హరీష్, రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు, సిబ్బందితో కలసి వేములపల్లి గ్రామంలో ఈ తనిఖీలు నిర్వహించామన్నారు. గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉపాధి పనుల నిమిత్తం గ్రామంలో కొత్తగా వచ్చిన వారి వద్ద ఏమైనా అనుమానస్పదమైన వస్తువులు కలిగి ఉన్నా, వినియోగిస్తున్నా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. అలాగే ఎవరైనా పిట్టలు వేటాడేందుకు కానీ, చెరువులు దగ్గర పక్షులు రాకుండా శబ్దం చేయుటకు కానీ నాటు తుపాకీలు కలిగి ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం తెలియజేయలన్నారు. ఈ తనిఖీలలో నంబర్ ప్లేట్లు, బండికి సంబంధించిన రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, వాడపల్లి. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, ఆలమూరు ఎస్సై జి నరేష్ లతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తీసుకున్న రక్షణ చర్యలు, పార్కింగ్, మాడవీధులు, క్యూలైన్లను పరిశీలించారు. అనంతరం దేవస్థానం అధికారులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

# అయోధ్యలో ఓడిపోయి..ఆదోనిలో గెలవడమేంటి,లెక్క తేలడం లేదే..!!

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక బీ** స్పెషల్ స్టోరీ : మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి. భారత దేశంలో ఈ రోజు రెండు ప్రధాన అంశాలపై చర్చ జరుగుతోంది. ఒకటి ట్రంప్ విధించిన 50శాతం సుంకాలపై కాగా... మరొక అంశం గురువారం లోక్‌సభా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు చోరీకి గురయ్యాయంటూ అందుకు తగిన సాక్ష్యాలను మీడియా ముందుంచడం. ఈ రెండు అంశాలలో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న చర్చ రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ల చోరీ అంశం. ఎన్నికల సంఘం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమైందని రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. తాజాగా రాహుల్ గాంధీ చేసింది ఆరోపణలు కాదని అది ఫ్యాక్ట్ అంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన మద్దతు తెలిపారు.

**20వేల నుంచి 30వేల ఓట్ల వరకూ...**

ఏపీలో 46వేలకు పైగా పోలింగ్ బూత్‌లు ఉంటే దొంగ ఓటు లేని ఒక్క పోలింగ్‌బూత్‌ను చూపించాలంటూ సవాల్ విసిరారు. 2014లో తన ఓటమి తర్వాత విశ్లేషించినట్లు చెప్పుకొచ్చిన కేతిరెడ్డి.. నిన్న రాహుల్ గాంధీ ఎలాగైతే ప్రెస్‌మీట్ పెట్టి విశ్లేషించారో.. నాడు 2018లో హైదరబాద్ కేంద్రంగా ఉన్న లోటస్‌పాండ్‌లో కూడా ఇదే తరహా ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు కేతిరెడ్డి వివరించారు.సాధారణంగా ఒక అభ్యర్థి ఎన్నికల నామినేషన్ విత్‌డ్రా చేసుకునే సమయం వరకు ఓట్లు ఎక్కించుకునే అవకాశం ఈసీ కల్పించిందనే విషయం చాలా తక్కువమందికి తెలుసని అన్నారు.ఎన్నికల సమయంలో నేతలంతా బిజీగా ప్రచారంలో ఉన్న సమయంలో ఈ ఓట్లు ఎక్కించేశారని అన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై నామినేషన్ విత్‌డ్రా సమయం వరకు పరిశీలిస్తే ప్రతి నియోజకవర్గంలో 20వేల నుంచి 30 వేల ఓట్లు పెరిగి ఉంటాయన్నారు.అలా 2018లో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఓటర్ జాబితాను పరిశీలించగా.. 18 లక్షల ఓట్లు అదనంగా చేరాయని అది కూడా తండ్రి పేరు లేకుండా, సరైన అడ్రస్ లేకుండా ఇలాంటివి చాలా గమనించినట్లు కేతిరెడ్డి వెల్లడించారు.ఇది ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.



**సత్యకుమార్ ఎవరో ఇప్పటికీ తెలీదు..**

ఇక 2019లో అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో తాను పిటిషన్ వేసినట్లు చెప్పారు. ఆధార్ కార్డుతో ఓటర్ ఐడీని అనుసంధానం చేయాలని అందులో కోరినట్లు వెల్లడించారు.ఇక తన నియోజకవర్గం విషయానికొస్తే ధర్మవరంలో 60 ఏళ్లు వయస్సు పైబడిన వారికి బీజేపీ సింబల్ తెలీదన్నారు.ధర్మవరం బీజేపీ అభ్యర్థి ప్రస్తుత మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎక్కడి నుంచి వచ్చాడో కూడా అక్కడి ప్రజలకు తెలీదని కేతిరెడ్డి అన్నారు. సత్యకుమార్ యాదవ్ ఒక సాధారణ వ్యక్తిలా,ఎలాంటి సెక్యూరిటీ లేకుండా లుంగీ కట్టుకుని ఎక్కడ కూర్చున్న ఒక్కరు కూడా గుర్తుపట్టే పరిస్థితి ధర్మవరంలో లేదన్నారు.గతంలో బీజేపీకి 600 ఓట్లు పోలవగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు లక్ష ఓట్లు రావడంపై షాక్‌కు గురైనట్లు చెప్పారు. ఫేజ్-1,ఫేజ్-2 ఎన్నికల తర్వాత ఓట్ల చోరీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు కేతిరెడ్డి. ఒడిషాలో నవీన్ పట్నాయక్ పార్టీ బీజేడీ నుంచి 50కి పైగా ఎమ్మెల్యేలు గెలిస్తే ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకపోవడం ఏంటని కేతిరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. చాలా కేసుల్లో సిట్ టెక్నాలజీ వినియోగించి డేటాను రికవర్ చేస్తున్నారని గుర్తు చేసిన కేతిరెడ్డి... మరి ఈవీఎంల ట్యాంపరింగ్ కూడా జరిగి ఉంటుందని ఎన్నికల సంఘం దీన్నెందుకు రికవర్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆదోనికి ఎమ్మెల్యే పార్థసారథి బెల్ డైరెక్టర్‌గా ఉన్న వ్యక్తి అని అక్కడి నుంచే ఈవీఎంలు వచ్చాయని పరోక్షంగా గుర్తుచేశారు కేతిరెడ్డి. అయోధ్యలో బీజేపీ ఓడిపోవడమేంటి.. ముస్లిం జనాభా ఉన్న ఆదోనీలో బీజేపీ గెలవడమేంటని కేతిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. అయోధ్యలో రామాలయం నిర్మించి పెద్ద ఎత్తున ప్రారంభించి అక్కడ బీజేపీ ఎలా ఓడిపోయిందని ప్రశ్నించారు. మొత్తానికి కేతిరెడ్డి లేవనెత్తిన ప్రశ్నలతో తెలుగు రాష్ట్రాల్లో 2024 సాధారణ ఎన్నికలపై చర్చ మరింత బలంగా జరగుతోంది. సోషల్ మీడియాలో కామన్ మ్యాన్ సైతం ఎన్నికల నిర్వహణపై అనుమానం వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది.

# జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడు?

**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జొన్నాడ ఫ్లైఓవర్ స్పెషల్ స్టోరీ : జొన్నాడ. ప్రయాణికుల కష్టాలు తీరేది ఎప్పుడు..? ఆ ఫై ఓవర్ ఆత్మఘోష ఆలకించండి అందరికీ నమస్కారం అండి...



నేను జొన్నాడ ఫ్లై ఓవరనండి. అడ్రసొచ్చి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం. 216ఏ నాలుగు లైన్ల జాతీయ రహదారండి. కాకినాడ నుంచి వచ్చే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ఈ నాలుగు లైన్ల జాతీయ రహదారిని కలుస్తుందండి. దీంతో ఈ జంక్షన్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువల్ల ఫ్లై ఓవర్ నిర్మించాలని ఎంతో కాలంగా డిమాండ్ ఉంది. దీంతో కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ నిధులు మంజూరు చేసింది. నాతోపాటు మోరంపూడి ఫ్లైఓవర్, పశ్చిమగోదావరి జిల్లా తణుకు వద్ద మరో ఫ్లైఓవర్ మొత్తం ఈ మూడు కలిపి ఒక ప్యాకేజీగా టెండర్ పిలిచారు. ఆ మేరకు 2022 సెప్టెంబరు 22 న కేంద్ర జాతీయ రహదారులు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు రాజమండ్రొచ్చి ఈ పనులకు శంకుస్థాపన చేశారండి. అంటే దగ్గర దగ్గరగా మూడేళ్లన్నమాట.మోరంపూడి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసారు. ఏడాది క్రితమే ప్రారంభించడంతో రైయ్...రైయ్ మంటూ వాహనాలు ఆ ఫ్లైఓవర్ మీదగా రాకపోకలు సాగిస్తున్నాయి. మరి ఆ కాంట్రాక్టర్లుకు నా మీద ఎందుకు కోపమో తెలియదు కాని ఎక్కడ పనులు అక్కడే ఉంటున్నాయి. మూడేళ్లయినా ఇప్పుటి వరకు నాకు ఓరూపం రాలేదండి. దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్లాడుతున్నాను. అదే పనిగా నా గురించి పేపరోళ్లు,టీవీ వోళ్లు రాస్తున్నారు..చెబుతున్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారు, అమలాపురం ఎంపీ గంటి హరీశ్ మాధుర్ గారు అధికారులతో లెక్కలేనన్ని సమావేశాలు నా గురించి ఏర్పాటు చేసి చెబుతున్నారు. అయినా ఇక్కడ పనులలో ఎక్కడా కదలిక లేదండి. ఏంటమ్మా... తెగ బాధపడి పోతున్నావు. ఇంత పెద్ద పనులు చేసేటప్పుడు జాప్యం జరుగుతూ ఉంటుంది. ఊరికే కంగారు పడవలసిన అవసరం లేదు నా బాధ నేను చెప్పుకుంటుంటే మధ్యలో మీ కామెంటింగ్ ఏంటండీబాబూ... మీరు ఇలా అంటున్నారంటే నా ఏపుకి ఎప్పుడూ వచ్చి ఉండరు.ఓ పాలు ఇలా వచ్చి ఆ తర్వాత చెప్పండి. మీకే ఇక్కడ పరిస్థితేంటో తెలుస్తుంది. నిర్మాణంలో ఉన్న నన్ను దాటాలంటే నరకం...నరకం... చూస్తున్నారు వాహనదారులు.వేరే రాష్ట్రాలకి చెందిన లారీ డ్రైవర్లు నా వంక కోపంగా చూస్తూ వారి భాషలో తిట్టుకుంటూ వెళ్లిపోతున్నారు.ఆ భాష నాకు అర్థం కాదు కాబట్టి సరిపోతుంది. ఇక లోకల్ ప్రయాణికులు గురించి చెప్పనే అవసరం లేదు. వర్షం వస్తే బురదలో నానా ఇబ్బంది పడుతున్నారు. ఎండ కాస్తే బూడిదలో పడరాని పాట్లు పడుతున్నారు. ఫ్లైఓవర్ ఆలస్యమైనా పర్వాలేదు.కానీ ఎడాపెడా రోడ్లు మాత్రం అధ్వానంగా ఉంటున్నాయి. మొత్తం గోతులు పడిపోయాయి. అప్పుడప్పుడు ఏదో సర్దుతున్నప్పటికీ రెండు రోజులకే మళ్ళీ గోతులు పడిపోతున్నాయి. దీంతో రాకపోకలు జరగక వాహనాలు బార్లు దీరి ఉండాల్సి వస్తుంది. ఈ జాతీయ రహదారి అంతా బాగానే ఉన్నా నా దగ్గర ఇలా ఉంటుందేంటని అడుగుతుంటే సమాధానం చెప్పేవారు లేరండి. ఎక్కడికక్కడ టోల్ గేట్లు కట్టుకుంటూ వచ్చే వాహనదారులు ఇక్కడ గోతులు చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హైవే నిర్వహణ అధికారులని అడుగుతుంటే ఫ్లైఓవర్ వద్ద రోడ్లు మాకు సంబంధం లేదని ఆ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసాకా మాకు అప్పగిస్తారని అప్పటివరకు వాటి జోలికి రామని తెగేసి చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయిన ప్పటికీ ఎండలు మండిపోతున్నాయి. ఈ రోడ్ల నుంచి దుమ్ము లేచిపోతుంది. కాంట్రాక్ట్ సంస్థ అప్పుడప్పుడు ట్యాంకర్ తో తడుపుతున్నారు. అది ఎలా ఉందంటే చంటి పిల్లోడు పక్కతడిపినట్లు గానే ఉంది. దుమ్ము సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో మోటార్ సైకిల్ పై గాల్లో తేలి ఆడుతున్న దుమ్మును చేదించుకుని వెళ్ళాలంటే ఓ సాహసం చేయాల్సి వస్తుంది. రెండు రోజుల క్రితం ఆత్రేయపురం ఎంపీడీవో గారి కారు ఇక్కడ గోతుల్లో పడి బోల్తా కొట్టింది. అదృష్టవశాత్తు ఆయనకి ఏమి కాలేదు. అలాంటి ప్రమాదాలు అనేకం జరుగుతూనే ఉన్నాయి నా దగ్గర. తరచూ నా వైపుకు వచ్చివెళ్లే ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గారు,జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ గారు ఏదోరకంగా నా ఫ్లై ఓవర్ పని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆ కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మాత్రం పట్టించుకోవడం లేదు. అయితే అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి గారు ఈ పనులు గురించి ఎంతచెప్పినా జరగడం లేదని చేలా సీరియస్‌గా ఉన్నారండి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఫిర్యాదు చేస్తానని ఆయన అమలాపురంలో ఓ పేపరు విలేఖరికి చెప్పారని చదివానండి.చూద్దామండి ఏమి జరుగుతాదో... అయినా నా పని పూర్తి చేయకుండా అందర్నీ బాధ పెడుతున్న ఆ కాంట్రాక్టు సంస్థ వెంటనే పనులు పూర్తి చేయకపోతే ఆ సంస్థ నష్టాల్లోకి వెళ్లిపోయి దేశంలో ఎక్కడా పని దొరక్కూడదని శాపనార్థం పెడతానంతేనండి.మీకెవరికైనా ఆళ్లు తెలిస్తే ఓ పాలు నీను ఇలా బాధ పడుతున్నట్లు చెప్పండి.ఏంటండి... మీకెవరికీ ఆళ్లు తెలియదాండి.అయితే దీన్ని తోసెయ్యండి(షేర్ చెయ్యండి) వాళ్లకు చేరుతాదండి.ఆయ్..ఉంటానండి.

# బయోఫ్యూయెల్‌కు కరువైన ప్రోత్సాహం

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళి మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బొరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450శీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడి దారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# ముక్కలుగా నరికి.. 10 చోట్ల పడేశారు!

బెంగళూరు: 2022నాటి శ్రద్ధా వాకర్ దారుణ హత్యను తలపించే ఘటన ఒకటి కర్నాటకలో వెలుగు చూసింది. ఈ నెల 7వ తేదీన కొరటగెరె తాలుకాలోని ఓ గ్రామంలో వీధి కుక్క ఒకటి రక్తమోడుతున్న మనిషి చేతిని లాక్కెళుతుండగా చూసి షాక్‌కు గురయ్యారు. మరో చేయి అక్కడికి కిలోమీటర్ దూరంలో గ్రామస్తులకు కనిపించింది. గుర్తు తెలియని మహిళ తల, మొండెం తదితర భాగాలు పది వేర్వేరు ప్రాంతాల్లో పడి ఉండగా గుర్తించారు. సాధారణంగా చోటుచేసుకునే హత్య వంటిది కాదని తేల్చిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా మృతురాలిని గుర్తించారు. హంతకుడిని పట్టుకునే పనిలో ఉన్నారు.

**10 చోట్ల 10 భాగాలు..**

ఈ నెల 7వ తేదీ గురువారం ఉదయం చింపుగనహళ్లి గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో రోడ్డు పక్కన కుక్క ఒకటి మనిషి తెగిన చేతిని పొదల్లోకి లాక్కెళ్తుండగా స్థానికులు గమనించారు. ప్లాస్టిక్ కవర్‌లో చుట్టిన మరో చేయి ఆ సమీపంలోనే వారికి కనిపించింది. మరికొద్ది గంటల వ్యవధిలోనే వివిధ ప్రాంతాల్లో మరికొన్ని అవయవ భాగాలు కనిపించాయి. లింగపుర రోడ్డు వంతెన వద్ద పేగులు, ఇతర అంతర్గత భాగాలు బెండోన్ నర్సరీకి సమీపంలో, ఒక కాలు రక్తంతో తడిచిన బ్యాగు జోనిగరహళ్లి వద్ద పోలీసులకు దొరికాయి. సిద్దారబెట్ట, నాగాలాల్ మధ్య రోడ్డుపై రెండు బ్యాగుల్లో మరికొన్ని శరీర భాగాలను గుర్తించారు. శుక్రవారం మధ్యాహ్నం సిద్దారబెట్ట సమీపంలో హతురాలి తల లభ్యమైంది. శరీర భాగాలన్నీకొరటగెరె, కొలాల పోలీస్ స్టేషన్ల పరిధిలోని



మొత్తం 10 ప్రాంతాల్లో పడి ఉండగా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హతురాలి చేతులపై ఉన్న పచ్చబొట్లు, ముఖకవళికల ఆధారంగా ఆమెను తుమకూరు తాలుకా బెళ్లావికి చెందిన లక్ష్మీదేవమ్మ(42)అని గుర్తించారు.
ఆగస్టు 3వ తేదీన ఉర్దిగెరెలో ఉన్న కుమార్తెను చూసేందుకని వెళ్లిన లక్ష్మీదేవమ్మ కనిపించకుండా పోయిందంటూ ఆమె భర్త బెళ్లావి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం ఆమెను హత్య చేసి, ముక్కలుగా నరికారని, ఆమె ఆనవాళ్లు తెలియకుండా ఉండేందుకే హంతకులు పలు ప్రాంతాల్లో శరీర భాగాలను పడేశారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దారుణ హత్యకు పాల్పడిందెవరు? కారణాలేమిటో తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. 2022లో ఢిల్లీలో శ్రద్ధా వాకర్ అనే యువతిని ఆమె బాయ్‌ఫ్రెండ్ ముక్కలుగా నరికి అటవీ ప్రాంతంలో పడేసిన ఘటన తీవ్ర సంచలనం రేపడం తెల్సిందే.

# కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు

కరీంనగర్

అందుకే అవినీతికి పాల్పడ్డారని తెలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు. విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా,ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు.జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి. కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు, ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా? ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధందమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదుఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలికవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి.ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి.రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు.
కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు, పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది.
ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా. అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?' అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే..రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. మీ అవినీతికి మేం రక్ష..మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలి. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం. కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోవచ్చు.

# ఐకానిక్ అద్భుతం

-మొదటిపేజీ తరువాయి

నుంచి ఔటర్ రింగు రోడ్డుపైకి వెళ్లే మార్గం వద్ద గేట్ వేను నిర్మించనుంది. కిస్మత్‌పుర నుంచి బాపూఘాట్ వరకు మూసీ నదీ తీరాన్ని అభివృద్ధి చేస్తారు. ఈ మార్గంలో కన్వెన్షన్ సెంటర్లు ఇతరత్రా ప్రాజెక్టులు నెలకొల్పుతారు. దీంతోపాటు గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 'ఐకానిక్ టవర్' నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు ప్రణాళికలను వెంటనే పూర్తి చేసి, రెండు నెలల్లో టెండర్లు పిలవాలని పురపాలక అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును బహుళ ప్రయోజనాలతో చేపట్టనున్నట్లు సీఎంవో శనివారం ఓ ప్రకటనలో తెలిపింది.
ఓ వైపు ఎకోథీమ్ పార్కు.. మరోవైపు ఐకానిక్ టవర్.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా గేట్ వే ఆఫ్ హైదరాబాద్‌ను ప్రభుత్వం నిర్మించనుంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణకు ఆర్థికశక్తి ఇచ్చేలా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో వివిధ అంశాలు చేర్చుతోంది. ఓఆర్ఆర్‌కు ఒకవైపు ఎకోథీమ్ పార్కు అభివృద్ధి, మరోవైపు బాపూఘాట్ సమీపంలో భారీ ఐకానిక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది. వీటి డిజైన్లు సిద్ధం చేస్తోంది. గాంధీ సరోవర్ సమీపంలోని ఎకోథీమ్ పార్కు, ఐకానిక్ టవర్లకు చేరుకునేలా ప్రయాణాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సీఎం ఇప్పటికే అధికారులకు సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ప్రపంచస్థాయి జోన్‌గా అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించాలని నిర్దేశించారు.

**కొత్తగా పైవంతెన...**

హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్తగా పైవంతెన నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. గాంధీ సరోవర్ చుట్టూ ఈ పైవంతెనతో కనెక్టివిటీ కల్పించనుంది. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా అక్కడికి చేరుకునేలా మరో ప్రణాళికనూ అధికారులు పరిశీలిస్తున్నారు. గాంధీ సరోవర్ వద్ద అక్కడి భూమి, ఇతర పరిస్థితులకు అనుగుణంగా ఐకానిక్ టవర్‌ని ఎంత ఎత్తుతో నిర్మించాలన్న విషయమై అంచనాకు రానున్నారు.

**భూగర్భ తాగునీటి సంపులు...**

తాగునీటితో పాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు డిజైన్లపై సమాలోచనలు జరుగుతున్నాయి. వివిధ దేశాల్లోని నదీతీర అభివృద్ధి ప్రాజెక్టు నమూనాలను పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలు తీర్చేలా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాల్ని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో స్థలం వృథా లేకుండా పరీవాహక ప్రాంతానికి ఇరువైపులా భూగర్భంలో భారీ సామర్థ్యంతో కూడిన తాగునీటి స్టోరేజీ సంపులు నిర్మించాలని యోచిస్తోంది. అక్కడ తాగునీటిని నిల్వ చేసి, అవసరాల మేరకు సరఫరా చేయనుంది. గాంధీ సరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అక్కడ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటి



నిర్వహణపై పక్కాగా అధ్యయనం చేస్తోంది.

**రాత్రివేళా వ్యాపార కార్యకలాపాలు: సీఎం**

"హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయి. రాత్రి 7 నుంచి ఉదయం 7 గంటల వరకూ ఈ కార్యకలాపాలను విస్తరించేందుకు మూసీ పునరుజ్జీవ అభివృద్ధి ప్రాజెక్టు పనిచేస్తుంది. ఇది సుందరీకరణ కాదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మరో ఆర్థిక చక్రం. ఇందులో ఎలివేటెడ్ కారిడార్లు, ఐటీ కంపెనీలు, హోటళ్లు, పరిశ్రమలు, పర్యాటకం, డౌన్‌టౌన్ ఉంటాయి. మన దేశంలో పాత నగరాల్ని విడిచిపెట్టి కొత్త నగరాలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్‌లో పాతబస్తీయే అసలైన నగరం. దానికి పునరుజ్జీవం తీసుకొస్తాను. రానున్న 50 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని నదికి ఇరువైపులా ఆర్థిక వ్యవస్థను సిద్ధం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం."

## హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్



రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.
తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు
స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు



హైదరాబాద్

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. "కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

**'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'**

బీజేపీ–కాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీ–బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు. ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**అదే మా తపన**

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు.

**క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు**

డూ ఆర్ డై నినాదంతో గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ చరిత్రను తుడిచేయాలని భాజపా చూస్తోందని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ సంస్థలతో ప్రతిపక్షాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఎన్నికల కమిషన్ భాజపాకు అనుబంధ సంస్థగా మారింది. ప్రశ్నిస్తే దేశద్రోహులని ముద్ర వేస్తున్నారు. క్విట్ భాజపా అంటేనే దేశానికి భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ కోసం పనిచేస్తోంది. భాజపా.. కులాలు, మతాల పేరిట భవిష్యత్తు లేకుండా చేస్తోంది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకుడు లేడు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# కోటి ఎకరాల్లో సాగు

-మొదటిపేజీ తరువాయి



ఉత్తర తెలంగాణలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే నాట్లు పడాల్సిన పల్లెల్లో కొంత ఆలస్యమైంది. ఆరు జిల్లాల్లోని 170 మండలాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతమే నెలకొని ఉండటం గమనార్హం. అయితే ఆగస్టు మూడో వారం దాటితే వరిసాగుకు గడువు ముగుస్తుందనే కారణంతోపాటు సెప్టెంబర్ దాకా వర్షాలు కురిసి గోదావరి నిండుతుందన్న నమ్మకంతో రైతులు పొలాల బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 25 శాతం వరకు లోటు వర్షపాతం ఉన్నప్పటికీ వానాకాలం సీజన్ పంటల సాగు కోటి ఎకరాలు దాటింది. వ్యవసాయ శాఖ ఈ సీజన్‌లో 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేయగా ఇప్పటికే 1.02 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అందులో వరి సాగు విస్తీర్ణం సుమారు 32 లక్షల ఎకరాలుగా ఉంది. ఈ నెలాఖరు వరకు మరో 30 లక్షల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

**కృష్ణా ప్రాజెక్టుల పరిధిలో ఆశాజనకం**

గోదావరి పరీవాహిక ప్రాంతంలో సాగునీరు లేక వరిసాగు అంతంత మాత్రంగా ఉండగా కృష్ణా ప్రాజెక్టుల పరిధిలో మాత్రం ఇప్పుడిప్పుడే రైతులు నాట్లు వేసేందుకు ఉపక్రమిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు కూడా దక్షిణ తెలంగాణ రైతులకు ఆశాజనకంగా మారాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాధారణ విస్తీర్ణంతో పోలిస్తే సగటున 40 శాతం వరిసాగు కాగా పత్తి 70%–%80 శాతం సాగైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే పత్తి 80 శాతానికిపైగా సాగవగా వరి 30%–%40 శాతం వరకు సాగులో ఉంది. రంగారెడ్డి పరిధిలోని మూడు జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసినప్పటికీ వరిసాగు విస్తీర్ణం అంతంత మాత్రంగానే ఉంది. కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలతోపాటు దక్షిణ తెలంగాణలో వర్షాలు ఆశాజనకంగా ఉండటంతో కృష్ణా నది పరిధిలోని 30 జలాశయాల్లో 619 టీఎంసీల నీటికిగాను 577 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి.

ఆగస్టు మూడో వారం వరకు దక్షిణ తెలంగాణలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలతోపాటు ఉత్తర తెలంగాణలోని వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కూడా వరిసాగు విస్తీర్ణం భారీగా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ చెబుతోంది.

**ఎస్సారెస్పీ నీటి విడుదలతో..**

ఉత్తర తెలంగాణ జిల్లాలకు గోదావరి జలాలే ప్రధాన నీటివనరు. మొత్తంగా గోదావరి పరిధిలో 419 టీఎంసీల సామర్థ్యంగల 57 జలాశయాలు ఉండగా వాటిలో ఇప్పుడున్న నీటి నిల్వలు కేవలం 146 టీఎంసీలే. అయితే నిజామాబాద్‌తోపాటు పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, హనుమకొండతోపాటు నిర్మల్, మంచిర్యాలకు నీరందించే ఎస్సారెస్పీ కుడి, ఎడమ కాల్వలకు ఇటీవల నీటిని విడుదల చేయడంతో ఆయా జిల్లాల పరిధిలో రైతులు కాల్వల కింద ఉన్న పొలాల్లో నాట్లు వేసుకుంటున్నారు. నిజామాబాద్, జిల్లాలో లోటు వర్షపాతం ఉన్నప్పటికీ సెప్టెంబర్‌లో వానలు కురిసి ప్రాజెక్టులు నిండుతాయనే ఆశతోపాటు ఎస్సారెస్పీ నీటి విడుదలతో సాధారణ సాగు విస్తీర్ణంలో 90 శాతానికిపైగా నాట్లు పూర్తయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్‌లలో ఇటీవల కురిసిన వర్షాలకు తోడు జలాశయాల నుంచి వచ్చిన నీటితో రైతులు సాగు పనుల్లో ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్‌లోని నాలుగు జిల్లాల్లోనూ 60%–%70 శాతం పంటలను సాగు చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాధారణ సాగు విస్తీర్ణంకన్నా సుమారు 60 శాతం తక్కువగా సాగు నమోదైంది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు 43 వేల ఎకరాల్లో పంటలు సాగు కావల్సి ఉండగా 4,500 ఎకరాలకే పరిమితమయ్యాయి. ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లోనూ మూడో వంతు విస్తీర్ణంలో కూడా నాట్లు వేయలేదు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో వరిసాగు విస్తీర్ణం ఈసారి ఆశాజనకంగా ఉంది.

**పూర్తిస్థాయిలో పత్తి, మొక్కజొన్న**

రాష్ట్రంలో వర్షాకాల పంటల్లో కీలకమైన పత్తి, మొక్కజొన్న వ్యవసాయ శాఖ అంచనాలకు అనుగుణంగా సాగయ్యాయి. ఈ సంవత్సరం పత్తి 48.93 లక్షల ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయ శాఖ లెక్కలు వేయగా ఇప్పటివరకు 45 లక్షల ఎకరాల్లో సాగైంది. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా 5.55 లక్షల ఎకరాల్లో పత్తి సాగవ్వగా, ఆ తర్వాతి స్థానంలో 4.3 లక్షల ఎకరాలతో ఆదిలాబాద్ ఉంది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట, మంచిర్యాల, నిర్మల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అధిక విస్తీర్ణంలో పత్తి సాగైంది. మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాల సాధారణ సాగును దాటి 5.55 లక్షల ఎకరాల్లో సాగయింది. కంది 4.44 లక్షల ఎకరాల్లో సాగవగా సోయాబీన్‌ను 3.57 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేశారు.

# భారత స్వయంసమృద్ధిలో యోగా కీలక పాత్ర



ముంబై : స్వామి రాందేవ్ దార్శనికత లక్షలాది మందికి యోగాను అందించింది. రైతులకు సాధికారత కల్పించింది. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించింది. స్వావలంబనను పెంచింది. భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, సాంస్కృతికంగా గొప్ప , ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశంగా తీర్చిదిద్దింది. బాబా రామ్‌దేవ్ ప్రతి ఇంటికి యోగాను తీసుకువచ్చారని, కంపెనీ ద్వారా రైతులకు సాధికారత కల్పించారని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించారని పతంజలి ఆయుర్వేదం పేర్కొం ది. భారతదేశాన్ని సాంస్కృతికంగా సంపన్నం చేయడంలో ఆయన సహకారం గణనీయంగా ఉందియోగా గురువుగా ప్రసిద్ధి చెందిన స్వామి రామ్‌దేవ్ భారతదేశాన్ని ఆరోగ్యంగా, స్వావలంబనగా మార్చడానికి ఒక ప్రత్యేకమైన దార్శనికతను అందించారని పతంజలి సంస్థ తెలిపింది. బాబా రామ్‌దేవ్ నాయకత్వంలో, పతంజలి ఆయుర్వేదం యోగా, ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారతదేశ ప్రాచీన సంప్రదాయాలను ఆధునిక అవసరాలతో అనుసంధానించింది. వాటికి కొత్త దిశను ఇచ్చిందని పతంజలి తెలిపిది. ఆరోగ్యకరమైన శరీరం, స్వావలంబన ఆర్థిక వ్యవస్థ ఏ దేశ పురోగతికైనా పునాది అని స్వామి రామ్‌దేవ్ విశ్వసిస్తున్నారు."స్వామి రాందేవ్ , ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, దేశం ఆరోగ్యం, స్వావలంబనలో ఒక విప్లవాన్ని చూస్తోంది" అని పతంజలి ఆయుర్వేద పేర్కొంది. ఈ సంస్థ యోగాను ప్రతి ఇంటికి తీసుకెళ్లింది, లక్షలాది మంది క్రమం తప్పకుండా సాధన చేయడం ద్వారా వారి శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా చేసింది. ఒత్తిడి, మధుమేహం , గుండె జబ్బులు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడే కపాల్‌భతి , అనులోమ-విలోమ వంటి ప్రాణాయామం, ఆసనాలను స్వామి రాందేవ్ ప్రాచుర్యంలోకి తెచ్చారు. అదనంగా, మూలికా మందులు, సౌందర్య సాధనాలు ,ఆహార పదార్థాలతో సహా పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు ప్రజలకు సహజ , శ్రేయ ప్రత్యామ్నాయాలను అందిస్తున్నాయి.""స్వామి రామ్‌దేవ్ స్వప్నం కేవలం ఆరోగ్యానికే పరిమితం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి పతంజలి 'ఫామ్ టు ఫార్మసీ' నమూనాను స్వీకరించింది. దీని కింద ఔషధ మూలికలను రైతుల నుండి నేరుగా సేకరిస్తారు. ఇది రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహించింది. పతంజలి సూక్ష, చిన్న, మధ్య తరహా సంస్థలకుకూడా మద్దతు ఇచ్చింది, చిన్న వ్యాపారాలు పెద్ద మార్కెట్లను పొందే అవకాశాన్ని కల్పించింది." స్వామి రామ్‌దేవ్ దార్శనికత భారతదేశాన్ని ఆయుర్వేదంలో ప్రపంచ నాయకుడిగా మార్చడం కూడా. పతంజలి తన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లలో అందు బాటులో ఉంచడానికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆచార్య బాలకృష్ణ 330 కి పైగా పరిశోధనా పత్రాలు, 200 కి పైగా పుస్తకాలు ఆయుర్వేదానికి శాస్త్రీయ పునాదిని అందించాయి" అని పతంజలి ప్రకటించింది. "స్వామి రామ్‌దేవ్ సామాజిక వ్యవస్థాపకత , గ్రామీణాభివృద్ధి చొరవలు ఆయనను లక్షలా ది మందికి ప్రియమైన వ్యక్తిగా చేశాయి. భారతదేశాన్ని ఆరో గ్యకరమైన, స్వావలంబన , సాంస్కృతికంగా సంపన్న దేశంగా మార్చడంలో స్వామి రామ్‌దేవ్ సహకారం గణనీయమైనది. ఆయన ప్రయత్నాలు ప్రజల జీవితాలను మెరుగుపరచడమే కాకుండా స్వదేశీ ఉత్పత్తులు , సహజ నివారణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశం ప్రపంచ గుర్తింపును కూడా బలోపేతం చేశాయి" అని పతంజలి పేర్కొంది.

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియు తంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు.

## సంతకమైనా చేయండి.. క్షమాపణైనా చెప్పండి

**ఢిల్లీ**

ఓట్ల చోరీపై ఓవైపు కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్న వేళ.. ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి డిక్లరేషన్ సమర్పించాలని రాహుల్ గాంధీని కోరింది. "నిబంధనల ప్రకారం తన వ్యాఖ్యలు వాస్తవమని పేర్కొంటూ రాహుల్ సంతకం చేసి డిక్లరేషన్ సమర్పించాలి. లేదా తాను చేసిన తప్పుడు ఆరోపణలకు క్షమాపణైనా చెప్పాలి" అని ఎన్నికల సంఘంలోని ఓ అధికారి పేర్కొన్నారు. గతేడాది జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించిన తర్వాత కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాకు చెందిన ప్రధాన ఎన్నికల కమిషనర్లు.. ఓటర్ల జాబితాల నుంచి తీసివేసిన లేదా మోసపూరితంగా చేర్చిన పేర్ల వివరాలతో పాటు సంతకం చేసిన ఓ డిక్లరేషన్‌ను సమర్పించాలని కాంగ్రెస్ నేతను కోరాయి. పార్లమెంటు సభ్యుడిగా రాజ్యాంగాన్ని కాపాడతానని తానిప్పటికే ప్రమాణం చేశాను కాబట్టి ఎలాంటి డిక్లరేషన్ సమర్పించనని రాహుల్ తెలిపారు. ఈ నేపథ్యంలో మరోసారి ఈసీ.. రాహుల్‌ను డిక్లరేషన్ కోరడం గమనార్హం.

**నమ్మకం లేకుంటే రాజీనామా చేయండి: భాజపా**

ఎన్నికల సంఘం(ఈసీ)పై నమ్మకం లేకుంటే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని భాజపా డిమాండ్ చేసింది. ఓట్ల చౌర్యంపై ఆయన చేసిన ఆరోపణలను ఈసీకి లిఖిత పూర్వకంగా ఇవ్వకపోవడంపై తీవ్రంగా దుయ్యబట్టింది.

**ఓట్ల దొంగతనంపై ఈసీ దర్యాప్తు చేపట్టాలి: పవార్**

ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేపట్టాలని ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ సరైన ఆధారాలతోనే ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు.

## 'ఆర్‌జీ కర్' నిరసనకారులపై లాఠీఛార్జి

**కోల్‌కతా**

కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ప్రభుత్వాస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురై ఏడాది నిండిన సందర్భంగా శనివారం నిరసనకారుల ర్యాలీలు రణరంగాన్ని తలపించాయి. కోల్‌కతాలోని రాష్ట్ర సెక్రటేరియట్ 'నబన్న'దిశగా వచ్చే ఆందోళన కారులను అడ్డుకునేందుకు పోలీసులు 10 అడుగుల ఎత్తయిన బారికేడ్లను, పలు అంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. వీటిని దాటేందుకు ఆందోళన కారులు ప్రయత్నించడంతో పోలీసులు లాఠీచార్జి చేపట్టారు. ముందుగా నిర్దేశించిన ప్రాంతం నుంచి కాకుండా రద్దీగా ఉండే పార్క్ స్ట్రీట్ మీదుగా ర్యాలీ సాగడం ఉద్రిక్తతకు కారణమైంది. పోలీసులు అడ్డుతగలడంతో బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీకి చెందిన పలువురు నేతలు, ఎమ్మెల్యేలు నెహ్రూ రోడ్ క్రాసింగ్‌లో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులు చేపట్టిన లాఠీచార్జిలో సువేందు తదితరులు సహా 100 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు తనపై దాడి చేశారని ట్రెయినీ వైద్యురాలి తల్లి ఆరోపించారు. 'ర్యాలీలో పాల్గొన్న నన్ను పోలీసులు కొట్టారు. నా చేతి గాజులు పగిలిపోయాయి. మమల్ని ఎందుకు ఆపుతున్నారు? నా కుమార్తెకు న్యాయం కోసం సెక్రటేరియట్‌కు వెళ్లాలనుకున్నాం'అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. లాఠీచార్జ్‌లో తమ పార్టీ ఎమ్మెల్యేలతోపాటు బాధిత ట్రెయినీ వైద్యురాలి తల్లిదండ్రులకు కూడా దెబ్బలు తగిలాయని సువేందు ఆరోపించారు. 'పోలీసులను కొట్టే సమయం దగ్గరపడింది. మా హై కమాండ్ నుంచి ఆదేశాలు వస్తే చాలు..అప్పుడిక పోలీసులు మమతా బెనర్జీ చాటున దాక్కోవాల్సిందే'అని బీజేపీ నేత, మాజీ క్రికెటర్ అశోక్ దిండా ఆగ్రహంతో అన్నారు. అయితే, నబన్న చుట్టుపక్కల ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి ఉన్నాయని పోలీసులు తెలిపారు. వేకువజామున 4 నుంచి రాత్రి 10 గంటల వరు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. హౌరా బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో ఆందోళనకారుల తరలివస్తారన్న సమాచారంతో ముందు జాగ్రత్తగా పోలీసులు పలు చోట్ల వాటర్ కెనన్లను సిద్ధంగా ఉంచారు. కీలకమైన మార్గాల్లో భారీ కంటెయినర్లను అడ్డుగా ఉంచారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. కాగా, ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో గతేడాది ఆగస్టులో చోటుచేసుకున్న దారుణం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఘటనలో సంజయ్ రాయ్ అనే పౌర వలంటీర్‌ను సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించింది.

## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన చిన్నారులు

-మొదటిపేజీ తరువాయి


అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 83 ఏళ్లు నిండిన నేపథ్యంలో ఇందులో పాల్గొన్నవారికి ప్రధాని మోదీ నివాళు లర్పించారు. "బాపు స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ మేం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటాం. వారి పోరాటం దేశభక్తి జ్వాలను రగిలించింది. దేశాన్ని ఏకం చేసింది" అని మోదీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమకారులకు కాంగ్రెస్ కూడా నివాళులర్పించింది. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ అగ్ర నాయకులంతా జైళ్లలో ఉంటే ఆరెస్సెస్ మాత్రం క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

## ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝలక్




ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. కాగా, నిబంధనల ప్రకారం.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాం తీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

## రవితేజ 'మాస్ జాతర' టీజర్ వచ్చేది అప్పుడే.!




మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర' శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.






## ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి' ఫస్ట్ లుక్

నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి'. బి.చంద్రకాంత్ రెడ్డి నిర్మాత. నితిన్ లింగుట్ల దర్శకత్వం వహించాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. పోస్ట్ ప్రొడక్షన్ పనులను కంప్లీట్ చేసుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'మరొక్కసారి' మూవీకి భరత్ మాంచిరాజు సంగీతాన్ని అందించారు. అందమైన ప్రేమకథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకురాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు. 5,430 మీటర్ల ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ నదిలో షూటింగ్ చేసిన ఏకైక, మొట్టమొదటి భారతీయ సినిమాగా 'మరొక్కసారి' నిలిచింది.

## పెద్దితో స్టెప్పులేసేది ఈ పిల్లే



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చివరిగా గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. టాప్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైంది.. కానీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ గా నిలిచిన ఈ సినిమా తర్వాత చరణ్ ఫ్యాన్స్ ఆయన నుంచి అదిరిపోయే పాన్ ఇండియా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు తో కలిసి సినిమా అనౌన్స్ చేశాడు చెర్రీ. సుకుమార్ దగ్గర శిష్యరికం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే సంచలన విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కొత్త హీరో,కొత్త హీరోయిన్ తో తెరకెక్కిన ఉప్పెన సినిమా ఏకంగా రూ. 100కోట్లకు పైగా కలెక్ట్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఆతర్వాత చాలా గ్యాప్ తీసుకున్న బుచ్చి బాబు ఇప్పుడు చరణ్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా రూరల్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్నాడు. అలాగే ఈ మూవీ పెద్ది అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. మొన్నామధ్య పెద్ది నుంచి టైటిల్ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. అదేవిధంగా ఈ సినిమాలో చరణ్ కు జోడీగా బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ కు సంబంధించిన వార్త చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. చరణ్ తో స్పెషల్ సాంగ్ చేయడానికి ఓ స్టార్ హీరోయిన్ ను సెలక్ట్ చేశారనేది ఆ వార్త. అయితే ఆమె ఎవరు అన్నది ఇంతవరకూ రివీల్ కాలేదు.. దాంతో ఎవరికి నచ్చిన హీరోయిన్ పేరు వారు రాసుకుంటున్నారు. చరణ్ తో స్టెప్పులేయడానికి బాలీవుడ్ నుంచి హీరోయిన్ ను దింపుతున్నారని కొందరంటుంటే మరికొందరేమో మన టాలీవుడ్ స్టార్ హీరోయినే చరణ్‌తో డాన్స్ చేయనుందని బల్ల గుద్ది చెప్తున్నారు. ఆ లిస్ట్ లో కాస్త గట్టిగా వినిపిస్తున్న పేరు సమంత. ఇప్పటికే ఈ చిన్నది పుష్ప రాజ్ పక్క "ఉ అంటావా మామ.." అంటూ ఊపేసింది. దాంతో ఇప్పుడు చరణ్ పక్కన కూడా ఈ అమ్మడే స్టెప్పులేసేది అని చెప్తున్నారు. ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ కూడా అదే.. దాంతో ఫ్యాన్స్ కాస్త గట్టిగానే ఫిక్స్ అయ్యారు. ఇక రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ఆ స్పెషల్ సాంగ్ ను ఉత్తరాంధ్ర స్టైల్ లో ఉంటుందని మరో టాక్..



## ఓనం లిరికల్ సాంగ్ రిలీజ్

'క' సినిమాతో అసలు సిసలైన హిట్ కొట్టిన కిరణ్ అబ్బవరం దిల్‌రూబా చిత్రంతో బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాడు. ప్రస్తుతం ఇతడు కె- ర్యాంప్ సినిమా చేస్తున్నాడు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ పతాకాలపై రాజేష్ దండా, శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.

ఓనం సాంగ్..

నేడు (ఆగస్టు 9) రాఖీ పండగను పురస్కరించుకుని కె- ర్యాంప్ నుంచి ఓనమ్ లిరికల్ వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. 'ఇన్‌స్టా ఆపేశానే.. ట్విటర్ మానేశానే.. నీకే ట్యాగ్ అయ్యానే మలయాళీ పిల్ల..' అన్న లిరిక్స్‌తో పాట మొదలైంది. చేతన్ భరద్వాజ్, సాహితి చాగంటి ఈ పాట ఆలపించారు. చేతన్ భరద్వాజ్ సంగీతం అందించాడు. సురేంద్ర కృష్ణ లిరిక్స్ సమకూర్చాడు. పాట కలర్‌ఫుల్‌గా ఉంది. కిరణ్ ఎనర్జిటిక్‌గా డ్యాన్స్ చేశాడు. కె ర్యాంప్ సినిమా విషయానికి వస్తే.. ఈ మూవీ అక్టోబర్ 18న విడుదల కానుంది.

## సీమంతం గ్లింప్స్: రక్తపు మడుగులో గర్భిణీ



టీ.ఆర్ డ్రీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'C–మంతం' ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను చిత్ర బృందం శనివారం (ఆగస్టు 9న) విడుదల చేసింది. ఈ గ్లింప్స్ ఇప్పటికే సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. క్లాసిక్ థ్రిల్, ఎమోషనల్ డెప్త్ కలగలిసినట్లుగా కనిపించే ఈ గ్లింప్స్‌లో విజువల్స్, నేపథ్య సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా గర్భిణీ మహిళ చేతులు వెనక్కి కట్టిన దృశ్యం.. రక్తపు మడుగు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంది. దర్శకుడు సుధాకర్ పాణి ఈ సినిమాను కొత్తగా చూపించడానికి ప్రయత్నించారని గ్లింప్స్‌తోనే అర్థమవుతోంది ప్రశాంత్ టాటా నిర్మాతగా, గాయత్రీ సౌమ్య గుడిసెవా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. సుహాస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు మరింత బలాన్ని చేకూర్చింది. ఈ మూవీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.